ప్రకాశం జిల్లా తేది:08.07.2024

**ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

**ప్రజా ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ గారు**

**"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంకు 75 ఫిర్యాదులు**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ గారు ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి వినయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో *ASP* (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు, *ICCR* ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




పరిష్కార వేదిక

పరిష్కార వేదిక

పరిష్కార వేదిక
